# రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

■ జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్



పంటల తేమ శాతం పరీక్షించే యంత్రాన్ని అందజేస్తున్న వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

పెంబి, డిసెంబర్ 16 : కొత్త పట్టా పాసు పుస్తకం పొందిన ప్రతి రైతు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో పర్యటించారు. కేంద్ర గ్రామీ ణ అభివృద్ధి సంస్థ వారు ఆధ్వర్యంలో పంటల తేమ శాతం పరీక్షించే డిజిటల్ యంత్రాన్ని శ్రీ వెంకట సాయి రైతు సేవా సమితి సంఘానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంబిలోని వెంకట సాయి రైతు సేవా సమితి సంఘం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ ఇతరులకు ఎంతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మ్యాక్స్ సొసైటీ అధ్యక్షుడు సల్లా రామేశ్వర్ రెడ్డి, ఏఈవో గంగాజళ, సంస్థ సభ్యులు రాజు, కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు



దస్తురాబాద్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయం

దస్తురాబాద్, డిసెంబర్ 16 : నేటి నుంచి వైష్ణవ, విష్ణు ఆలయాల్లో నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆయా ఆలయాల అర్చకులు తెలిపారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహా స్వామి, మండలంలోని రామలింగేశ్వర స్వామి ఆల యాల్లో ఈ నెల 17 నుంచి జనవరి 15 వ తేదీ వరకు ఈ ధనుర్మాసోత్సవాలు జరుగుతాయని అర్చకులు కొండమా చార్యులు, నరేశా చార్యులు, వంశీ కృష్ణ చార్యులు పేర్కొన్నారు. ఈ నెల 23 వ తేదీన వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వారా దర్శనం ఉంటుందన్నారు. భక్తులు ఉదయం 5.30 గంటలకు ఆలయాలకు చేరుకొని తిరు ప్పావై ప్రవచనాలను వినాలన్నారు. గోదా రంగనా థుల కల్యాణంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

# విత్తనాలు నాటే పనులు వేగవంతం చేయాలి



దేవునిగూడెంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి

దస్తురాబాద్, డిసెంబర్ 16 : నర్సరీల్లో విత్తనాలు నాటే పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి ఆదేశించారు. భూత్కూర్, పెర్కపల్లె, దేవునిగూడెం గ్రామ పంచాయతీల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. దేవునిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాగ్‌ల్లో మట్టి నింపే పనులను పూర్తి చేయాలన్నారు. నర్సరీల నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పల్లె ప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముష్కే అంజన్న, ఎంపీవో అనిల్ కుమార్, కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చోరీ



వివరాలు తెలుపుతున్న రైతు శివ్వన్న

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 16 : మండలంలోని పాత ఉట్నూర్ గ్రామానికి చెందిన భూ యజమాని దూట భారతి ఇంట్లో నుంచి శుక్ర వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 9 క్వింటాళ్ల పత్తి ఎత్తుకెళ్లారని నిరుపేద కౌలు రైతు గురిజల శివ్వన్న పేర్కొన్నారు. పాత ఉట్నూర్‌కు చెందిన భారతికు సంబంధించిన 4 ఎకరాల వ్యవసాయ భూమి కౌలు తీసుకొని శివ్వన్న పత్తి పంట వేశాడు. సేకరించిన పత్తిని యజమాని భారతి ఇంట్లో ఉంచాడు. రెండో దఫా సేకరించిన అనంతరం అమ్ముకుందామని ఆలోచనలో ఉన్నారు. ఈ లోగా దొంగలు పత్తిని ఎత్తుకెళ్లడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తాను అప్పులు తీసుకొచ్చి పంట సాగు చేశానని, పత్తి దొంగలు ఎత్తుకెళ్లడంతో ఆర్థికంగా తీవ్ర నష్టం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని శివన్న పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు ఆరోగ్య నిలయాలు

దస్తురాబాద్, డిసెంబర్ 16 : అంగన్‌వాడీ కేంద్రాలు ఆరోగ్య నిలయాలు అని అంగన్‌వాడీ టీచర్ గీతాంజలి పేర్కొన్నారు. రాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్న ప్రాసన దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా 0-5 నెలల చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా,పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల అందజేత

ఖానాపూర్, డిసెంబర్ 16 : సత్యసాయి సేవ సమితి అధ్వర్యంలో శనివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరగడంతో పట్టణంలోని రోడ్ల పక్కన ఉన్న వారికి దుప్పట్లు అందించినట్లు సేవా సమితి నాయకులు పేర్కొన్నారు. సేవా సమితి నాయకులు పాల గంగాధర్, మడిగెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నాల్గో తరగతి ఉద్యోగుల సమావేశం

ఉట్నూర్,డిసెంబర్16 : గిరిజన సంక్షేమశాఖ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం సమావేశం ఈ నెల 18న స్థానిక కుమ్రంభీం ప్రాంగణంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఐటీడీఏ పీవో బాజ్‌పాయ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దిలీప్ కుమార్, డీడీలు రమాదేవి, అంబాజీ, గంగారాం వస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సక్రమంగా రేషన్ బియ్యాన్ని అందించాలి

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 16 : రేషన్ బియ్యాన్ని సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని ఎంపీపీ మొహద్ తెలిపారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లిలోని రేషన్ దుకాణాన్ని శనివారం సందర్శించారు. బియ్యాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుడికి బియ్యం అందించాలని డీలర్‌కు సూచించారు. రేషన్ వినియోగదారులు ఈకేవైసీ చేసుకోవాలని తెలిపారు.

## వీల్ చైర్ అందజేత

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 16 : ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామ పరిధి రంగ పేట్‌కు చెందిన పొలాస రాజన్న అనే దివ్యాంగుడికి ఖానాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను అందజేశారు. రాజన్న దివ్యాంగుడు నిరుపేద కావడంతో క్లబ్ నిర్వాహకులు వీల్‌చైర్‌ను అంద జేశారు. పీ సుదర్శన్, జితేందర్, సందీప్ కుమార్, వై భీంరావు, పిసర రాంచందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వీల్ చైర్‌ను అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

# అవ్వావ్ అంబులెన్స్‌ను వినియోగించుకోవాలి



అవ్వాల్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

పెంబి, డిసెంబర్ 16 : అవ్వాల్ అంబులెన్స్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్లా స్వప్నిల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెంబి పీహెచ్‌సీకి వచ్చిన అవ్వాల అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం అవ్వాల్ అంబులెన్స్ నిర్వాహకులు సక్రమంగా నిర్వహించకపోవడంతో అధికారులు ఐటీడీఏకు పంపించారు. మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు అవ్వాల్ అంబులెన్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వైడ్మా బొజ్జు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి ఐటీడీఏ ఆధికారులతో మాట్లాడి నిన్న పెంబి పీహెచ్‌సీకి అవ్వాల్ అంబులెన్స్‌ను పంపించారు. నాయకులు తులాల శంకర్, గుగ్గ భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్లు రెగ్యులరైజ్ చేసుకోవాలి

కడెం, డిసెంబర్ 16 : విద్యుత్ సర్వీస్ కనెక్షన్, మీటర్ లేని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉద్యానవనాలు, ఆధ్మాత్మిక ఆలయాలు, ఏండ్ల తరబడి ఉన్న బకాయిల కనెక్షన్లు, రికార్డుల్లో లేని అనధికార మోటర్ కనెక్షన్లు తక్షణమే సంస్థలో నమోదు చేయించుకోవాలని ఎన్‌పీడీసీఎల్ ఏఈ సుమన్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం, వ్యవసాయ మోటర్ల చార్జీలు చెల్లించకపోవడం, వివిధ కారణ వల్ల విద్యుత్ సంస్థకు అపారమైన నష్టాలు వాటిల్లుతున్నాయని, విద్యుత్ వినియోగదారులు పైన ఉదహరించిన అంశాలపై స్పందించి కనెక్షన్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు.



డీఆర్డీవోతో మాట్లాడుతున్న బెల్ తరోడ సర్పంచ్ గోప సాయినాథ్

# పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు

■ డీఆర్డీవో విజయలక్ష్మి
■ తానూర్‌లో సామాజిక తనిఖీ

తానూర్, డిసెంబర్ 16 : ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్డీవో విజయలక్ష్మి అధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి వరకు రూ. 7 కోట్ల 85 లక్షల 33వేల 325 వివిధ రకాల పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. పలు గ్రామాల్లో పనుల్లో అవకతవకలు జరిగినందుకు మొత్తం రూ 62వేల 781 జరిమానతో పాటు రికరీకి ఆదేశించారు. బెల్‌తరోడ గ్రామంలో 14 నెలలు గడుస్తున్న వనసేవకుడికి వచ్చే జీతం రూ. 61వేల 875 రాకపోవడంపై గ్రామ సర్పంచ్ గోప సాయినాథ్ డీఆర్డీవో విజయలక్ష్మితో వాగ్వాదానికి దిగారు. గత సంవత్సరం నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఈ విషయం డీఆర్డీవో, మండల అధికారులకు చెప్పినా ఇప్పటి వరకు పేమెంట్ చేయక పోవడంపై ఈజీఎస్ ఇన్‌చార్జి ఏపీవో గంగాధర్‌పై మండిపడ్డారు. ఏపీవో నిర్లక్ష్యంతోనే మండలంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడం లేదని ఆయనను తప్పించాలని డీఆర్డీవో విజయలక్ష్మిని కోరారు. మండలంలోని నిర్వహించిన ఏ ఒక్క గ్రామ సభకు ఏపీవో గంగాధర్ హాజరు కాలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, ఎస్‌టీఎమ్ అంజయ్యగౌడ్, ఎస్ఆర్‌పీ రాఘవులు, మండల అభివృద్ధి అధికారులు శ్రీనివాస్‌రావు, గోపాలకృష్ణ, అంబుడ్స్‌మన్ నవీన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.